# మిడ్‌నైట్ ఛానెల్

**-పెద్దాడ మూర్తి**

**'రాసలీల వేళ... రాయబారమేల?' టేప్ రికార్డులోంచి మంద్రంగా వినిపిస్తోందా పాట. సరిగ్గా ప్రస్తుతం నేనున్న మనఃస్థితికి అద్దం పట్టేటట్టుగా అనిపిస్తోంది వింటూవుంటే! ఒక్కోసారి నిజంగానే అనిపిస్తున్నది. క్షణం గడువగానే 'నిజంగానా' అనిపిస్తోంది.**

ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదు నాకు.

'కమ్యునికేషన్ స్కిల్స్ నాకు అద్భుతంగా వున్నా యని ఫ్రెండ్స్ అంతా అంటూ వుంటారు. కానీ, అవన్నీ ఎందుకూ కొరగావని ఈ క్షణం అర్థమైంది.

ఫోన్ వైపు చూస్తూవుంటే టెన్షన్ పెరుగుతోంది.

కాసేపట్లో అది మోగుతుంది. ఏం చెప్పాలన్నది తెలుసు. ఎలా చెప్పాలో మాత్రం అర్థం కావడం లేదు.

దీనికంతటికీ కారణమైన వైశాలిని తలచుకుం టుంటే అసహనం పెరుగుతోంది.



### హీరోలను గుప్పిట్లో పెట్టుకునే సోనాలి

*'సర్ఫరోష్' చిత్రంలో తన హావభావాలను ప్రద ర్శించి సెక్సీగా నటించడం ద్వారా సోనాలి బింద్రే గుప్పిట్లో తాజాగా అమీర్‌ఖాన్ కూడా చేరిపో యాడు. గతంలో పని చేసిన హీరోలు సల్మాన్‌ఖాన్ లాంటి వాళ్ళను కూడా ఈ విధంగానే తన బుట్టలో వేసుకుంది. కానీ ఇంట్లో వాళ్ళకిది చాలా ఇబ్బం దిగా వుంది. సోనాలి అస్తమానం ఇంటికి ఫోన్ చేయడంతో అమీర్‌ఖాన్ భార్య సోనాలిపై రుసరుస లాడుతోందట.*

పిచ్చెక్కించి నన్ను రెచ్చగొట్టేలా చేసిన ఆమె అవ యవ సౌష్టవం తలచుకుంటూంటే అది ఇంకాస్త ఎక్కువవుతుంది.

ఒక్కక్షణం వైశాలి రూపం గుర్తొచ్చి మనసు ఆమె పరిచయం దిశగా పరుగుతీసింది.

❀❀❀

అందం అంటే ఇదీ అని నిర్వచనం ఇవ్వలేం కానీ, వైశాలిని చూడగానే మాత్రం 'అందమంటే ఇదే నేమో' అనిపిస్తుంది. అన్నిటికన్నా ఆమెలోని ప్రత్యేకత కళ్లు.

విశాలంగా వుండే ఆ కళ్ళల్లో మామూలు మనుషు లకి అర్థం కానీ ఏవో అగాథాల్లాంటి రహస్యాలు చోటు చేసుకుని వున్నాయా అనిపిస్తుంది. మొదటిసారి పరి చయమైనవారెవ్వరూ ఆమెతో సరిగా మాట్లాడలేరు. ఐమీన్- ఆ కళ్ళ లోతుల్లో పడి అలా కొట్టుకుపోతూ వుంటారు.

నా పరిస్థితి అదే అయింది.

'ఎక్స్‌క్యూజ్‌మీ... ఈ రిపోర్టు ఇలా సబ్మిట్ చేయొచ్చా? మార్పులేమన్నా చెయ్యాలా' అన్న మాట వినబడితే తలెత్తి చూశాను. ఎదురుగా వైశాలి. అప్ప టికి ఆమె పేరు నాకు తెలీదు.

నేను పనిచేసేది ఒక శాటిలైట్ ఛానెల్‌లో.

న్యూస్‌విజన్‌లో వర్క్ నాది. న్యూస్ రిపోర్ట్స్ సేకరిం చడం, షూటింగ్, ఎడిటింగ్... ఇలా రోజంతా బిజీ గానే వుంటుంది. ఇదే సెక్షన్‌లో కొత్తగా చేరిందామె. చేరిన వారం రోజులవరకూ నా కంట పడుతూనే వుంది కానీ, పలకరింపులూ అవీ లేవు.

ఇదే మీ పరిచయం.

ఆమె చేతిలో నుంచి రిపోర్ట్ తీసుకుని చూశాను. అంతా బాగానే వుంది కానీ రెండు మూడు కరెక్షన్లు వున్నాయి. చెప్పానామెతో.

''థాంక్యూ సార్...ఏవయినా డౌట్స్ వచ్చినప్పుడు మిమ్మల్ని ఇలాగే డిస్టర్బ్ చేస్తూ వుంటాను'' నవ్విందామె. నవ్వినప్పుడు పెదవులతో జత కలిపాయి కళ్లు కూడా? వాటినే చూస్తూ నన్ను నేను మరిచి పో యాను ఒక్క క్షణం.


ఆమె నా భుజం మీద చేయివేసి కుదిపేసరికి మళ్లీ ఈ లోకంలోకి వచ్చాను.

'వెళ్తాను' అంటూ కదిలిపోయిందామె.

నిజం చెప్పొద్దూ- తనతోపాటు నా గుండె కూడా కదిలి వెళ్లిపోతున్న భావన నాలో.

నేను పెళ్ళయిన వాడినే. ఒక పాప కూడా!

పరాయి ఆడదాన్ని చూడకూడదు, ఆమె గురిం చి ఊహించుకోకూడదు అనే భావాలేవి లేవు నాలో. అలాగని, నేను వివాహేతర సంబంధాలను కూడా ఇప్పటివరకు కోరుకోలేదు. ఈ టాపిక్ గురించి ఆలో చించవలసిన అవసరం కూడా కలగలేదు నాలో. మనసుని అర్థం చేసుకునే బెటర్‌హాఫ్ వుండగా ఇలాం





టి ఆలోచనలు ఏ మగవాడికీ కలగవని నేను అనుకునే వాడిని.

ఇలా అనుకునేదాన్ని తలక్రిందులు చేసింది వైశాలి.

మొదటి పరిచయంతో-కళ్లతో కట్టిపడేసిన తను ఆ తరువాత తన దేహ పరిమాళాలను నామీద రువ్వు తూనే వుంద కనిపించినప్పుడల్లా.

పెదవులు ఎర్రగా పగడాల రంగులో వుండడం సహజమే... కానీ, తెలుగు అక్షరాల్లోని ఒంపుల పెద




పులకు ఎలావచ్చిందా అనేది అంతుపట్టని విషయం.

కవులందరూ వర్ణించేటట్టే శంఖంలాంటి మెడ... ఆ దిగువున వింధ్యపర్వతం తాకుతూ పయనించే మేఘంలా పయ్యెద.

సముద్రతీరంలోని నునుపునంతా ఆమె శరీరం సొంతం చేసుకుంది. ఒక నడుం మెలిక మాత్రం కన్యాకుమారి వద్ద మూడు సముద్రాల ఒడ్డున ఇరుక్కుపోయిన భూభాగాన్ని గుర్తుకు తెస్తుంది.

పరిచయం, కోరిక అనులోమానుపాతంలో పెరుగుతున్నాయి నాకు ఆమెతో. ఎందుకో ఆమెని సొంతం చేసుకోవాలనిపిస్తోంది.

భార్య సమక్షంలో కూడా వైశాలి గుర్తొస్తోందంటే ఆమె ప్రభావం అంతలా వుందన్నమాట.

రోజులు గడుస్తున్నాయి. అనుకోని అవకాశంలా గిరిజన తండాల జీవనశైలి మీద స్పెషల్ రిపోర్ట్ తయారుచేసే అస్సైన్‌మెంట్‌లో నాకు జతగా వైశాలిని పంపారు.

ఒక మూడు రోజులు- ఈ సిటీ వాతావరణానికి దూరంగా నిష్కల్మషమైన గిరిజన తండాలో ఒక గుడిసెలో నేనూ, తనూ గడిపాం.

ఆమె మాటలు గలగలా గోదారి ప్రవహిస్తున్నట్లుగా వుంటాయి.

నిండు పున్నమి పండు వెన్నెల కురిపిస్తోండగా ఆమె చెప్పే కబుర్లను వినడం ఒక అనుభూతి.

గట్టిగా ఆమెను కౌగిలించుకొని, పెదవుల మీద ముద్దు పెట్టుకుందామా అనే కోరిక ఒకోసారి నన్ను వివశుడ్ని చేసేది. విచక్షణ ఆపేది.

చివరకు మనసులని మాత్రమే దగ్గర చేసింది ఆ టూర్. మళ్లీ హైదరాబాద్ వచ్చేశాం. అయితే, ఈ రిపోర్ట్ రూపొందించడంలో వైశాలి నాకన్నా ఎక్కువ ఇంట్రెస్ట్ తీసుకుంది. అవునుమరి- నా ఇంట్రెస్టంతా వైశాలి మీదనే కదా!

దాంతో వైశాలికి ఒక చిన్న ప్రమోషన్ వచ్చింది. ఈ వార్త తెలియగానే ఆనందంగా నా దగ్గరకు వచ్చి నా చేతిలో చెయ్యివేసి ''నాకు ఈ ప్రమోషన్ రావడానికి కారణం మీరే... చెప్పండి! ఏం పార్టీ కావాలి'' అంది.

''ఏదడిగినా ఇస్తావా వైశాలి?'' నా గొంతులో చిన్న తడబాటు చోటు చేసుకుంది. తను దాన్ని గమనించిందో, లేదో తెలీదు కానీ ''తప్పకుండా... చెప్పండి?'' అంది.

''ఇప్పుడే కాదు, రాత్రి ఇంటికి ఫోన్ చెయ్యి... చెబుతాను'' అన్నాను.

''ఒ.కే. షార్ప్‌గా ఎనిమిది గంటలకు ఫోన్ చేస్తాను'' అనేసి వెళ్లిపోయింది తను.

కట్‌చేస్తే- ఫోన్ దగ్గిర నా ఈ వెయిటింగ్.

❀❀❀

గదిలో నీలిరంగు బల్బు మత్తుగా వెలుగుతోంది. గది మొత్తం ఆవరించి వున్న పరిమళం అగరొత్తులదో, వైశాలి దేహానికి చెందినదో చెప్పడం కష్టం.

అప్పుడే స్నానం చేసి వచ్చిన ఆమె తనువు హిమస్నాతసుమమై భాసిల్లుతోంది.

పరువాలని దాచలేక టవల్ తత్తరపడుతోంది.

ఇక ఆగలేక పోయాను.

ఒక ఉప్పెనలా చుట్టేశానామెని.

చేతివేళ్లు ఎక్కడెక్కడికో రహస్య శృంగార గీతలని రచిస్తున్నాయి.

పెదవులు తనువంతా తీపి ముద్రలు వేస్తున్నాయి.

ఒక క్షణం నఖక్షతం.

మరుక్షణం మరీ సుఖం.

అలాగే, ఆమెని నడిపించుకుంటూ బెడ్ వద్దకు తీసుకెళ్లాను. ఊపిరి క్షణక్షణానికి గాఢమవుతోంది. దేహం ఒకటా, రెండా అన్న సందేహమే మిగిలింది.

తను నాలో కలిసిందో, నేను తనలో కలిశానో, ఎప్పుడు ఎవరు ఎలా అలిసిపోయారో కూడా తెలిసింది. ఒక్క కాలానికి మాత్రమే!

❀❀❀

ఫోన్ మ్రోగింది. ఉలిక్కిపడ్డాను. వైశాలి ఏదీ? ఇదంతా నా భ్రమనా?

లేచి వెళ్లి ఫోన్ అందుకున్నాను.

''నేనే...'' అటు నుంచి వైశాలి.

''చెప్పు'' అన్నాను.

''మీరే చెబుతానన్నారుగా'' అంది తను. అదే... ఈ కవ్వింపే నన్ను చంపుతోంది. చెప్పెయ్యాలి. తనని సొంతం చేసుకోవాలంటే ఇప్పుడు చెప్పక తప్పదు.

''వైశాలీ...''

''ఊ''

''మరి...''

''మరి...''

''నాకు నువ్వు...''

''ఒక్క క్షణం... లైన్లోనే వుండండి'' అంటూ ఫోన్ పక్కన పెట్టింది తను.

నిమిషం తర్వాత వచ్చి అంది ''పాప ఏడుస్తోంది, పాలు పట్టి వచ్చాను...సారీ... చెప్పండి'' అంది.

ఆ మాట వినగానే నాలో ఎక్కడో ఏదో కదిలింది. ఒక మంచి సంసారం... భర్తా... తనూ... పాప. ఆ పాలకుండలో విషపు బొట్టులా నా కోరిక 'అవసరమా!' అనిపించింది.

పని మీద పుట్టింటికి వెళ్లిన నా భార్య, పాప గుర్తొచ్చారు.

''ఏం లేదులే వైశాలీ... రేపు ఆఫీసులో మాట్లాడుదాం'' అన్నాను.

''సరే'' ఫోన్ పెట్టేసింది తను.

మరుసటి రోజు రాత్రి.

నా జుట్టులోకి వేళ్లు జొనిపి లాలనగా దగ్గరకు తీసుకుంది శ్రీమతి.

చిన్న పిల్లాడిలా ముడుచుకుపోయాను నేను.

ఆ ముందురోజు రాత్రి వైశాలితో నా కోరిక చెప్పి వుంటే మళ్లీ నా శ్రీమతి దగ్గిర ఇలా... ఏ గిల్టీ ఫీలింగూ లేకుండా వుండగలనా అనిపించింది.

ఎందుకో- చెప్పకపోవడమే మంచిదిలా తోచింది.

ఆ తరువాత వైశాలి సౌందర్యం నన్నెప్పుడూ బాధించలేదు.